GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 30-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్







## రావిర్యాల సివిల్ సప్లై
# గోదాములో గోల్‌మాల్

- నిబంధనలకు విరుద్ధంగా 200 రేషన్ బియ్యం బస్తాలు నిల్వ
- తూతూ మంత్రంగా విజిలెన్స్ అధికారుల దాడులు
- ముడుపులతో చల్లబడ్డ అధికారులు అంటూ ఆరోపణలు

2లో

క్రైమ్ మిర్రర్, తెలంగాణ ఇన్వెస్టిగేషన్ బ్యూరో: రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలము, రావిర్యాల గ్రామంలో ఉన్నా ఆధునిక వ్యవసాయ మార్కెట్ (సివిల్ సప్లై గోదాము) గోదాములో అవకతవకలు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ నిబంధనలను భేఖాతరు చేస్తూ నిర్వహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. తెల్ల రేషన్ కార్డు దారులైన నిరుపేదలకు అందాల్సిన బియ్యంలో అవకతవకలు జరుగడంతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. సివిల్ సప్లై గోదాములో నిబందనల ప్రకారం నిల్వ ఉంచాలి కాని దానికి అదనంగా ఎక్కువగా ఉన్నట్లు తెలడంతో అవి ఎక్కడి నుంచి వచ్చాయనే అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

# ఎవ్వరిది తప్పు..?

- 10వ తరగతి విద్యార్థి పై పడ్డ ప్రమాదకర యాసిడ్.
- సైన్స్ ల్యాబ్ లో టీచర్స్ లేకుండా విద్యార్థులు ఎందుకు ఉన్నట్లు..?
- పొంతన లేని సమాదానాలు చెబుతున్న ఉపాధ్యాయులు..
- నవాబ్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ సంఘటన.
- ఆసుపత్రికి తరలించిన ఉపాధ్యాయులు..

7లో

# ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థుల దుర్మరణం

అర్థరాత్రి అతి వేగంగా ప్రయాణిస్తున్న కారు జాతీయరహదారిపై అదుపుతప్పి ఫ్లైఓవర్ పిల్లర్‌ను ఢీకొట్టిన దుర్ఘటనలో ఇద్దరు ఇంజినీ రింగ్ విద్యార్థులు అక్కడిక్కడే మృతిచెందగా మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది. మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం.. వనపర్తి జిల్లాకు చెందిన నిఖిల్(23) గీతం యూనివర్సిటీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతుండగా, సాయివరుణ్ (23) ఓయూ డిగ్రీ కళాశాలలో చదువుతూ సద్భావన టౌన్‌షిప్‌లో ఉంటున్నాడు. వెంకట్ సీఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్నాడు.రాకేశ్ సీఎంఆర్ కళాశాలలో డ్రాపౌట్ విద్యార్థి. అదేవిధంగా అభినవ్, యశ్వంత్‌రెడ్డి, సాత్విక్, హర్షవర్ధన్ వివిధ కళాశాలల్లో ఇంజినీరింగ్ చదువుతున్నారు. వీరంతా వనపర్తి పట్టణానికి చెందిన వారే కాక ఒకే పాఠశాలలో విద్యనభ్యసించారు. మౌలాలిలోని వారి స్నేహితుడు అమెరికా నుంచి రావడంతో అతడిని కలవడానికి అందరూ మంగళవారం సాయంత్రం వెళ్లారు. తిరిగి రాత్రి మహీంద్రా ఎక్స్‌యూవీ 700 కారులో పోచారంలో ఉంటున్న స్నేహితుడిని దింపడానికి బోడుప్పల్ నుంచి పోచారం వైపు బయల్దేరారు.

# రావిర్యాల సివిల్ సప్లై గోదాములో గోల్‌మాల్

(మొదటి పేజీ తరువాయి)

సివిల్ సప్లై గోదాము నిర్వహుకల తీరుపై ఆ నోటా ఈనోటీ బయటకు రావడంతో విజిలెన్స్ అదికారుల దృష్టికి రావడంతో తూతూ మంత్రంగా దాడులు నిర్వహించారు అని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ దాడుల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటో అని పలువురు చర్చించుకుంటున్నారు. గోదాములో ఉండాల్సిన నిల్వ కంటే ఎక్కువ ఎక్కడ బయట పడుతుందోనని ముడుపులు చెల్లించడంతో చర్యలు తీసుకోకుండా వదిలేసినట్లు పలు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. డబ్బులకు కక్కుర్తి పడి పేదోడి బియ్యం ఇలా రాబందుల పాలిట కావడంతో అధికార యంత్రాంగం ఏ విధంగా పని చేస్తుందో అర్థం చేసుకవచ్చు. ఏదేమైన ప్రభుత్వ నిబంధనలకు పాటించని నిర్వాహకులను విదుల నుంచి వెంటనే తొలగించాలని పలువురు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా విసిలెన్స్ అధికారులు 28 తారీఖున బుధవారము రోజు మధ్యాహ్నము ఒంటి గంటలకు వచ్చిన అధికారులు సుమారుగా 4 లు గంటల పాటు గోదాములోనే ఉండి నిబంధనలకు విరుద్ధంగా గోడములో 200 రేషన్ బస్తాలు నిల్వవుంచినట్లు గుర్తించారు అని సమాచారం. మరి కొద్దీ నిమిషాల్లోనే మాట మార్చి 20 బస్తాలు ఎక్కువ వచ్చాయని, మరోసారి ఏమి ఎక్కువ రాలేదని చెప్పడంలో ఏదో రహస్యం దాగి ఉందని అర్థమవుతుంది అని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదేమైన ఇలాంటి అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**అధికారుల తీరుపై పలు అనుమానాలు....**

గోదాములో నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉన్నప్పటికి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. దేశంలో, రాష్ట్రంలో, జిల్లాల్లో ఏదో ఒక చోట ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి కాని చర్యలు తీసుకోకుండా బాధ్యులవైపే వత్తాసు పలుకడం ఏంటని పలువురు ఆవేదన చెందుతున్నారు. విజిలెన్స్ అధికారుల దాడుల్లో అధికంగా నిల్వ ఉన్నప్పటికీ ముడుపులు తీసుకొని నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు తీరుపై పలు అనుమానాలకు తావిస్తున్నాయి. ఏదేమైన ఈ విషయమై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని పేదోడి బియ్యాన్ని వారికి అందేలా చూడాలని కోరుతున్నారు. ప్రభుత్వ ధనాన్ని లూటి చేసే నిర్వాహకులు, వారికి వత్తాసు పలికే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**సివిల్ సప్లై గోధము ఇన్చార్జి వివరణ:**

సివిల్ సప్లై గోదాం ఇంచార్జీ...ఇదే విషయమై గోదాము ఇంచార్జి నీ చారవాణి ద్వారా వివరణ కోరగా ముగ్గురు విజిలెన్స్ అధికారులు దాడులు చేయడం నిజమే. దాడులో ఎలాంటి అవకతవకలు బయటపడలేదు. ఈ దాడులలో మా గోదాములో మొదటగా 200 బస్తాలు ఎక్కువగా ఉన్నట్లు చూపించడంతో..మళ్ళీ ఒకసారి లెక్క చూడగా 17 బస్తాలు ఎక్కువగా వచ్చినట్లు రాసుకోని వెళ్లారు అని తెలిపారు. ఇలా ఎక్కువ రావడం సర్వసధారణమే అని తెలిపారు. విజిలెన్స్ అధికారులు సుమారుగా 4 గంటల పాటు గోదాములోనే దాడులు నిర్వహించినట్లు తెలిపారు..




# అభివృద్ధి పనులు గడువులో పూర్తి చేయాలి

**సమీక్ష సమావేశంలో కలెక్టర్**



**ఆసిఫాబాద్ (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను మార్చి 15 నాటికి పూర్తిచేసి ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనుల పురోగతిని అధికారులతో సమీక్షించిన కలెక్టర్, పాఠశాలల మూత్రశాలలు, అంగన్వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వంటశాలలు, సీసీ రహదారులు, గ్రామ సమాఖ్య భవనాలు, ఫుడ్ గ్రెయిన్ గోదాముల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల అమలులో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, తహసిల్దార్లతో సమన్వయం చేసుకుంటూ వెంటనే పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు పూర్తి అయిన వెంటనే వాటిని ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రతి పనిపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ మేనిఫెస్టోను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ తో కలిసి వెల్లడించిన టీఆర్ఎస్(డి)పార్టీ వ్యవస్థాప కులు,రాష్ట్ర అధినేత నరాల సత్యనారాయణ

**(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రక్షణ సమితి డెమొ క్రటిక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,పార్టీ వ్యవస్థాపకులు నరాల సత్యనారా యణ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి తోడిటి శంకర్ గౌడ్ తో కలిసి టిఆర్ఎస్ (డి) పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. అనంతరం తెలంగాణ రక్షణ సమితి డెమొ క్రటిక్ పార్టీ రాష్ట్ర అధినేత నరాల సత్యనారాయణ మాట్లాడుతూ.. తమ పార్టీ ముఖ్యంగా నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామని, రైతుకు రక్షణ కల్పిస్తామని, రేషన్ కార్డ్ పథకం వర్తింప చేస్తామని అన్నారు. పోడుభూములకు శాశ్వత పరిష్కారం అందిస్తామని తెలిపారు. ఉచిత విద్యుత్ తో పాటు శాశ్వత నీటి సమస్యలను పరిష్కరించి స్వచ్ఛమైన మంచి నీటిని అందిస్తామని అన్నారు. ఆరోగ్య రక్షణ కల్పిస్తామని అదే విధంగా తెలంగాణ ఉద్యమకారు ల బోర్డుతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన అందిస్తామని అన్నారు.అమ్మ దీవెన,దీపం పథకం అమలు చేస్తామని అన్నారు. పెళ్లి కానుక, పెన్షన్ సౌకర్యంతో పాటు, ప్రమాద బీమా గృహకల్పన పథకాలను అమలు పరుస్తామని అదేవిధంగా జయ శంకర్ క్యాంటీన్లను ప్రారంభిస్తామ ని టిఆర్ఎస్(డి) పార్టీ వ్యవస్థాప కులు,రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలిపారు. టిఆర్ఎస్ (డి) పార్టీ రాష్ట్ర వ్యాప్తం గా టెలిఫోన్ గుర్తుతో మున్సిపల్ ఎన్నికలో పోటీ చేయడానికి సిద్ధం గా ఉందని తెలిపారు.మన తెలం గాణ పార్టీ మనకు వచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికల్లో ఆసక్తి ఉత్సవమున్న ఆశవహులు, ఆసక్తి ఉన్న, ప్రతి ఒక్కరూ తమ పార్టీలో చేరి పోటీ చేయాలనుకునే వారికి తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పోటీ చేయాలనుకునే ఉత్సాహం ఉన్నవారు తమకు సంప్రదించా లని అన్నారు. పార్టీలో చేరి తమ పార్టీ టెలిఫోన్ గుర్తింపు ఎన్నికల భారీలో పోటీ చేయాలను కునే వారికి పార్టీ మెటీరియల్ తో సహా బీ ఫామ్ ఇచ్చి గెలిపించుకోవడా నికి శాయశక్తుల కృషి చేస్తామని అలాంటి వారు ఎవరైనా ఉంటే వివిధ జిల్లాలో ఉన్న తమ పార్టీ నాయకులతో సంప్రదించాలని లేదానేరుగా 9347189999 చరవాణిపై మాట్లాడాలని ఆ పార్టీ రాష్ట్ర అధినేత నరాల సత్యనారా యణ తెలిపారు.

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేటర్ బిఎస్పి అభ్యర్థుల నామినేషన్ దాఖలు

**మంచిర్యాల, (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేటర్ అభ్యేతులుగా బిఎస్పి అభ్యర్థులు గురువారం నామినేషన్ దాఖలు చేశారు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో బహుజన్ సమాజ్ పార్టీ ( బిఎస్పి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ అభ్యర్థులుగా 5 వ డివిజన్ అభ్యర్థిగా కాదశి భాగ్యలక్ష్మి రవీందర్, 4 వ డివిజన్ అభ్యర్థిగా శెట్టి ప్రవళిక-శంకరయ్య, 12 వ డివిజన్ అభ్యర్థిగా అందె సమ్మయ్య లు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆదిలాబాద్ జోన్ ఇంచార్జి కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా ఇంచార్జి నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

- ఫిబ్రవరి 2న గ్రామీణ స్థాయి నిరసనలను జయప్రదం చేయండి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**భువనగిరి, జనవరి 29(క్రైమ్ మిర్రర్):** ఫిబ్రవరి 2న ఉపాధి హామీ ఫౌండేషన్ డే సందర్భంగా ఉపాధి హామీ చట్టం మొదట అమలైన రోజున మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ గ్రామీణ స్థాయిలో నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా తెలియజేసినారు. 2005 గ్రామీణ పేదల కోసం తీసుకొచ్చిన మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేదలకు జీవనాధారంగా ఉపయోగపడింది అన్నారు. 2005లో అమలులోకి వచ్చిన ఉపాధి హామీ చట్టం ద్వారా గత 15 సంవత్సరాలలో దేశవ్యాప్తంగా రూ. 9.98 లక్షల కోట్లు ఖర్చు చేసి 4700 కోట్ల పనిదినాలు కల్పించబడ్డాయని తెలిపారు. కోట్లాది గ్రామీణ పేదలకు ఇది జీవించే హక్కు, బతికే ఆధారం, బేరం ఆడే శక్తి కల్పించిందని చెప్పారు. కానీ కార్పొరేట్ శక్తుల కోసం మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 2025 జి రామ్ జి కొత్త చట్టం పేదల బతుకులపై ప్రాణాంతకమైన దాడి తెచ్చారని అన్నారు. కొత్త చట్టం 125 రోజులు పని అంటోందిని ఇది పచ్చి బూటకమని



విమర్శించారు. ఈ కొత్త చట్టంలో కార్మికులకు హక్కులు లేవుని, హామీ లేదని, భద్రత కూడా లేదుని ఆవేదన వెలిబుచ్చారు. ఉపాధి హామీ స్థానంలో కార్పొరేట్ల లాభాల పథకం పెట్టారని అన్నారు. పాత చట్టం ప్రజలకు ఉపయోగపడితే, కొత్త చట్టం గ్రామీణ ధనిక వర్గాలకు ఉపయోగపడే విధంగా తీసుకొచ్చారని అన్నారు. పాత చట్టం రైతులకు ఉపయోగ పడిందని, గ్రామీణ అభివృద్ధికి, పేదల కొనుగోలు శక్తి, మహిళలకు భద్రత, సామాజిక న్యాయానికి అండ ఉన్నదని అన్నారు. 2025 మోదీ తీసుకొచ్చిన చట్టం గ్రామీణ పేదలకు నష్టం కలిగించిందని, మహిళల భద్రతపై దాడిని, దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలపై దాడిని, ఇది మొత్తం గ్రామీణ సమాజంపై జరిగిన దాడిని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మోడీ తెచ్చిన కొత్త ఉపాధి చట్టం రద్దు చేసి 2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పునరుద్ధరించాలి కోరుతూ ఫిబ్రవరి 2న దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాలలో గ్రామీణ పేదలు, వ్యవసాయ కూలీలు, సన్నా చిన్న కారు రైతాంగం, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు.

# రాజ్యాంగ విలువలకు తూట్లుపొడుస్తున్న ఎలక్షన్ కమిషన్

- మున్సిపల్ ఎన్నికలను రీ షెడ్యూల్ చెయ్యాలి
- ఎలక్షన్ కమిషన్, ప్రభుత్వానికి, బీసీ రాజ్యాధికార సమితి అధినేత దాసు సురేష్ డిమాండ్

**హైదరాబాద్ జనవరి 29, (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రాజ్యాంగబద్ధంగా ఫ్రీ అండ్ ఫెయిర్ గా జరగాల్సిన మున్సిపల్ ఎలక్షన్ లను, హడావిడిగా,ఆకస్మికంగా మేడారం మహా జాతర సమయంలో నిర్వహించటం బిసి,బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని హననం చేయటమే అని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు దాసు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అట్టడుగు బీసీ బహుజన వర్గాలకు అత్యంత ఆరాధ్యదైవమైన సమ్మక్క సారలమ్మ వనదేవతల జాతర సమయంలో ప్రజలు కుటుంబ సమేతంగా దేవతారాధన చేసే వీలు లేకుండా ప్రజల ఆత్మ సంతృప్తిని హరిస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన ఈ మున్సిపల్ ఎన్నికలను రీ




షెడ్యూల్ చేయాలని ఎలక్షన్ కమిషన్ ను , ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీసీలు అవలంబించబోయే తదుపరి కార్యాచరణ నిమిత్తం వ్యూహాత్మక సమావేశాన్ని శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి బిసి రాజ్యాధికార సమితి కార్యాలయం బాగ్లింగంపల్లి నందు నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమానికి అనేకమంది తాజా, మాజీ మునిసిపల్ చైర్మన్లు, కుల సంఘ నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.

# మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికే సీఎం కప్ క్రీడలు

- మునుగోడులో సీఎం కప్ టోర్నమెంట్ ప్రారంభం
- గెలుపు ఓటములు సహజం
- యువత క్రీడల్లో రాణించాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ టోర్నమెంట్ క్రీడలు గురువారం ప్రారంభమయ్యాయి. వివిధ గ్రామాల నుండి పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు..ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమములో తహశీల్దార్ నరేష్,ఎస్సై ఇరుగు రవి కుమార్,క్రీడా టోర్నమెంట్ మండల కన్వీనర్ ఎంఈవో తల్లమల్ల మల్లేశం,లు వివిధ గ్రామాల సర్పంచులతో కలిసి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు.పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్ టోర్నమెంట్ అన్నారు. మట్టిలో ఉన్నటువంటి మాణిక్యాలు వెలికితీయడానికి ఇలాంటి క్రీడలు నిర్వహించడం జరుగుతుంది అని,ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని తమ యొక్క నైపుణ్యాలను ప్రదర్శించాలని సూచించారు. విద్య తోపాటు విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరం అన్నారు. సర్పంచులు పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,జీడిమెడ్ల నిర్మల దశరథ,అందుగుల నర్సమ్మ, మలుగు శ్రీను,ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్,మునుగోడు సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి వివిధ పాఠశాలల పీఈటీలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు..





# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునికి ఘన సన్మానం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** విద్యారంగంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, గత ఐదు సంవత్సరాలుగా ఎస్సెస్సీ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హిందీ ఉపాధ్యాయులు ఎండి. మన్సూర్ (ఎస్.ఏ హిందీ) కు గురువారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తూ, పాఠశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించడం, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, సాయంకాలపు తరగతులలో తన స్వంత ఖర్చులతో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయడం వంటి సేవలు అందిస్తున్నందుకు ఈ గౌరవం దక్కిందని అధికారులు తెలిపారు. అలాగే ప్రతి విద్యా సంవత్సరంలో సెలవులు వాడుకోకుండా నిరంతరం పాఠశాలకు హాజరై విద్యాబోధనలో నిబద్ధతతో పనిచేయడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి.టి.ఎస్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీను, సంఘ నాయకులు ఎండి బురాన్, రూపులా నాయక్, సాజిద్, బొమ్మసాని శ్రీనివాసులు, రాజు నాయక్ , కిషోర్ ,తగిళ్ళ శ్రీనివాసులు, రాకేష్, రవి, రహీం లక్ష్మయ్య,సుదర్శన్, విష్ణు, బాలస్వామి,తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# భాషాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి కీలకం

- రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** విద్యార్థుల్లో భాషల పట్ల అవగాహన పెంపొందిస్తేనే ఇతర సబ్జెక్టుల విషయాలను సులువుగా అర్థం చేసుకునే సామర్థ్యం మెరుగవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ నాగర్‌కర్నూలు జిల్లా వాల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాషా ఉపాధ్యాయులు విద్యార్థుల్లో భాషలపై ఆసక్తి, నైపుణ్యాలను పెంపొందిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. భాషాభివృద్ధి ద్వారా విద్యార్థుల ఆలోచనా శక్తి, వ్యక్తీకరణ నైపుణ్యాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సంఘ నాయకులు ఎండి బురాన్ సాజిద్, రాజు నాయక్ ,కిషోర్,రూప్లా నాయక్ లక్ష్మయ్య,సుదర్శన్, విష్ణు, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు. భాషలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహిస్తూ విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలపై చైతన్యం కలిగిస్తున్నామని వారు తెలిపారు. అదేవిధంగా, మార్చాల పాఠశాలలో ఎస్సీ హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎండి మనసూర్ గారు గత ఐదు సంవత్సరాలుగా ఒక్కరోజు సెలవు లేకుండా విధులు నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాషా ఉపాధ్యాయులు, డివిజన్ మరియు మండల బాధ్యులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం

■ మంత్రి తుమ్మల లక్ష్యం



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి జనవరి29:** సమగ్రాభివృద్ధితో పాటు సామాన్యుల సంక్షేమమే లక్ష్యంగా శ్రీ తుమ్మల నాగేశ్వరావుగారు పనిచేస్తున్నారని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు . ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ నుంచి ధనుసులాపురం వరకు రోడ్డు విస్తరణను చేపట్టారు. 155 కోట్ల తో గ్రెన్ మార్కెట్ అభివృద్ధిలో భాగంగా 66 అడుగులగా రోడ్డును విస్తరిస్తున్నారని తెలిపారు. దానివలన ప్రభుత్వ భూమిలో నివసిస్తున్న నిరుపేదలు కొందరు నష్టపోవడం జరిగిందని శ్రీ తిలక్ తెలిపారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరావుగారి సూచనల మేరకు అధికారులను తీసుకొని క్షేత్రస్థాయికి వెళ్లి అర్హులైన వారందరికీ అల్లిపురంలో డబల్ బెడ్ రూములు ఇండ్లను వెంటనే మంజూరు చేసి ఖమ్మం అర్బన్ తాసిల్దార్ చేతుల మీదుగా లబ్ధిదారులకి అందజేయటమే కాకుండా దగ్గరుండి గృహప్రవేశం చేయించడం జరిగిందన్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారని మంత్రి శ్రీ తుమ్మలగారికి లబ్ధిదారులతో పాటు తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని శ్రీ తిలక్ తెలిపారు. సమస్య పరిష్కారానికి రాత్రికి రాత్రే స్పందించి తెల్లవారి కల్లా యుద్ధ ప్రాతిపదికన లబ్దిదారులకు ఇల్లు మంజూరు చేయించడం మంత్రి శ్రీ తుమ్మలకే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమములో స్థానిక కార్పోరేటర్ శ్రీ గజ్జల లక్ష్మీ, నాయకుల పత్తికొండ శ్రీనివాస్, గజ్జల వెంకన్న, ధనాల రమణ, కలిమెల భద్రం, కలిమెల శ్రీను మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాములోరి భూమి కబ్జా...చర్యలు తీసుకోండి..!

■ తహశీల్దార్ కు పిర్యాదు చేసిన పాలకవర్గం

■ చీకటిమామిడిలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** అలా కాలిగా కనపడితే చాలు..చెరువు భూమి,గ్రామ పంచాయతీ భూమి కబ్జా తప్పదు చివరకు దేవుని భూమి కూడా వదిలిపెట్టనీ పరిస్థితి ఏర్పడ్డది మునుగోడులో.నల్లగొండ జిల్లా మునుగోడు మండలములోని చీకటిమామిడి గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం భూమి కబ్జాకు కావడంతో గత ఎమ్మార్వో సర్వే చేపట్టి దేవాలయానికి అప్పజెప్పారు...అదే స్థలంలో గ్రామానికి చెందిన జీడిమడ్ల ధర్మయ్య తాను వేసిన గుడిసెలు తీయకుండా అక్రమ నిర్మాణాలు కట్టాలని ప్రయత్నం చేస్తున్నారని ,చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం గ్రామ పంచాయతీ సర్పంచ్ జీడిమెడ్ల సైదులు గ్రామ వార్డు సభ్యులు,గ్రామస్తులతో కలిసి తహసిల్దార్ నేలపట్ల నరేష్ కు వినతి పత్రం అందజేశారు..సర్వే చేసి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపినట్లు తెలిపారు..దేవాలయ భూమిని దేవాలయానికి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు..వార్డు సభ్యులు చింతల లోకేష్, బోయపల్లి కృష్ణయ్య, పాంపాటి విజయ్,ఒగ్గు శేఖర్,అనంత అండాలు,శిరుస్సు మంజుల,గ్రామస్థులు పాల్గొన్నారు .



# పోరాడే వారికే ఓటు.. ఊరు మెచ్చిన సేవకుడు

■ బిజెపి పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అభ్యర్థి ఆర్.సతీష్ కుమార్ ( నరేష్ కుమార్ ) హర్షం వ్యక్తం చేస్తున్న అభిమానులు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి మున్సిపల్:** 1997 నుండి నరేష్ కుమార్ ఎన్నో సామాజిక సేవలు చేస్తూ ఉన్నారు. ఉదాహరణకు కార్గిల్ యుద్ధ సైనికులకు విరాళాలు సేకరణ, పురాతన ఆలయాల అభివృద్ధి ఉదాహరణకు చెందిప మరగత శివాలయం. గత ఎనిమిదేళ్ల క్రితం వీరముష్టి సంఘం వాళ్ళు చేసిన మోసానికి బలైన ఎంతోమంది పేద మధ్య తరగతి కుటుంబాల కోసం శంకర్పల్లి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఐదు రోజులు నిరాహార దీక్ష చేసిన సంగతి తెలిసిందే. శంకర్ పల్లి లోని ఫాతేపూర్ బ్రిడ్జిపై ప్రస్తుతం రోడ్డుపను పనులు జరుగుతున్నాయి. అంటే ఆరు నెలల క్రితం సేవా ఫౌండేషన్ సభ్యులతో నరేష్ కుమార్ రోడ్డుపై ధర్నా చేయడం వీడియోలు చేయడం ఆర్డీవో కు ఫిర్యాదు చేసి నిరాహార దీక్షక సిద్ధం కావడంతో రోడ్డు పనులు జరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజున పండగ సందర్భంగా గాలిపటాలను ఎగురవేయడం మాని ఆర్మీ సోల్జర్లకు సన్మానం చేసి విద్యార్థులకు దేశభక్తి పై అవగాహన కల్పిస్తున్నారు. శంకర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేకపోవడంతో గ్రామపంచాయతీ చరిత్రలోనే ఆసుపత్రి ముందు నిరాహార దీక్ష చేసిన మొట్టమొదటి నాయకుడు ఆర్ నరేష్ కుమార్ అలాగే శంకర్పల్లి నుండి సంగారెడ్డి వరకు డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు వేయించారు. శంకర్ పల్లి లో ప్రమాదాలు జరిగినా సమస్యలు వచ్చినా బాధితులు నరేష్ కుమార్ కు ఫోన్ చేయడమే ఆలస్యం పరుగు పరుగున వెళ్లి అండగా నిలిచి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ముందుకు పోతారు. అలాగే పాఠశాల పిల్లలకు దేశభక్తి దైవభక్తి హిందూ సనాతన ధర్మంపై అవగాహన కల్పిస్తున్నారు. 10 ఏళ్ల క్రితం వివేకానంద స్కూల్ దగ్గర రోడ్డు ప్రమాదంలో చేతులు కోల్పోయిన ప్రతాపరెడ్డిని ఐదు సంవత్సరాల క్రితం రావులపల్లి చెందిన మల్లేశ్వరి గణేష్ నగర్ కు చెందిన వడ్డే విజయ్ విద్యార్థుల కాళ్లు చేతులు పోవడంతో వారికి అండగ నిలిచారు. ఇలాంటి నాయకుడు కౌన్సిల్ గా గెలిస్తే ఊరు దశనే మారిపోతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున మున్సిపల్ కార్యాలయంలో బి. జే.పి.పార్టీ అభ్యర్థిగా 12:30 గంటలకి ఆర్ .సతీష్ కుమార్ (నరేష్ కుమార్ )13 వా వార్డ్ లో నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజు భూపాల్ గౌడ్ కి, ఎమ్ పి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఏం ఎల్ ఏ చేవెళ్ల బీజేపీ పార్టీ ఇంచార్జ్ రత్నం కి బీజేపీ స్టేట్ పార్టీ కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి కి, రాములు గౌడ్ కి మరియు బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి కి, పరమేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన పథకాలకు ఆకర్షతులైతున్న ప్రజలు బీజేపీ పార్టీ కి ఈ మున్సిపల్ ఎన్నికలో విజయం అందిస్తారని తెలిపారు.

## రాఘవాపురం గ్రామపంచాయతీ నర్సరీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)జనవరి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం రాఘవాపురం గ్రామం గురువారం రోజున మండలాభివృద్ధిఅధికారి జెర్పుల రాములు నాయక్ రాఘవాపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ నర్సరీ పనులను పరిశీలించారు. కూలీలకు పనులకు సంబంధించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వీరివెంటా ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ జేమాండ్ల యాదిరెడ్డి,పంచాయతీ కార్యదర్శి గుర్రం వినోద్ కుమార్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు కొంపెల్లి ఇస్తారి,గ్రామ పంచాయతీ సిబ్బంది,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం చేసిన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన శ్యామల సాలమ్మ (70) గత 10రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందారు.గురువారం రోజున దశదినకర్మ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, 6వ వార్డు మెంబర్ లోడి సోములు,లోడి మల్లయ్య (మెంబర్) సీనియర్ నాయకులు లోడి శ్రీను,మధు,లోడి పరుశు రాం,బీసు శ్రీహరి, నరహరి, బొడిగె రవి, విష్ణు లోడి అంజయ్య, సూరయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీధిదీపాల సమస్య లేకుండా చూస్తా : సర్పంచ్ బొల్లం రమేష్



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండలములోని కాశివారిగూడెం గ్రామ పంచాయతీ కి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 15 వీధి లైట్లను సర్పంచ్ బొల్లం రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు.గ్రామంలో వీధి లైట్ల సమస్య లేకుండా చూస్తామన్నారు..ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానీ భాష, వార్డు సభ్యులు షేక్ హుస్సేన్ సాబ్, షేక్ అహ్మద్ నాయకులు బొల్లం సతీష్, షేక్ యాకూబ్,కాసిం, జమాల్, నాగ షరీఫ్ ,మదర్ సాబ్, ముక్తిన్, లతీఫ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 11వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖాలు చేసిన ఎర్రం యాదమ్మ



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికలకు సంభందించి నామినేషన్ పక్రియ కొనసాగుతోంది. బుధవారం బీస్పీ పార్టీ 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్తిగా ఎర్రం యాదమ్మ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు భారీ ర్యాలీతో వెళ్లి పాలమూరు చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడినుంచి ర్యాలీగా పుర కార్యాలయానికి చేరుకొని నామినేషన్ దాఖాలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. వార్డు అభివృద్ధి కోసం ఏనుగు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.



## హనుమాన్ గుడి నిర్మాణానికి టైల్స్ దాతగా మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్

**పిటిఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 29(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఉమ్మడి రాచకొండ గ్రామపంచాయతీ కడిలాబాయితండా గ్రామపంచాయతీ ఐదుదోనలు తండా గ్రామంలో హనుమాన్ గుడి నిర్మాణానికి టైల్స్ దాతగా నిలిచిన వెంకం బావి తండా మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్ వారి కుమారుడు పిటిఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ పానుగోతు తరుణ్ నాయక్ గుడి నిర్మాణానికి దాదాపు 20వేల అంచనతో టైల్స్ దాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చందర్ నాయక్, దేవా నాయక్, శివా నాయక్, రవి నాయక్, భాస్కర్ నాయక్, నరేందర్ నాయక్, తరుణ్ నాయక్, రవీందర్ నాయక్, కోట నాయక్, శ్రీకాంత్ నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)లో ఐఓసిఎల్ వారి సేఫ్టీ క్లీనిక్ నిర్వహణ



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మానిక్యనిలయ ఇండేన్ గ్రామీణ విత్రక్ వారి ఆధ్వర్యంలో ఐఓసిఎల్ సేల్స్ ఆఫీసర్ వెంకట్ నాగం సంతోష్ పిలుపు మేరకు మండల కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో మరియు మానిక్యనిలయ ఆఫీస్ వద్ద సేఫ్టీ క్లీనిక్ నిర్వహించారు. డిస్ట్రిబ్యూటర్ ప్రతికంఠం దుష్యంత్ రాజు గ్యాస్ ఉపయోగించే పద్దతులను, జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, ఆపరేటర్ నల్ల అనూష , జోగు నాగరాజు, వినియోగదారులు మురారిశెట్టి మల్లేశం, రంగు సత్యనారాయణ, జక్కశివ్వారెడ్డి, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తులు చేయించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 29:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని మూడో వార్డులో గల శీలోన్ బావి దగ్గరికి వెళ్లే రోడ్డు గత రెండు సంవత్సరాల నుండి అసంపూర్ణంగా ఉండి రోడ్డుకి ఇరువైపులా విపరీతమైన కంపచెట్లు ఉండడం వలన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ కి విన్నవించగానే వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్,వార్డు సభ్యులు పైల్ల ప్రశాంత్, జిల్లాల మల్లారెడ్డి, కందడి రామిరెడ్డి, కందడి నరసింహారెడ్డి, కందడి వెంకట్ రెడ్డి, జక్క యాకోబ్ రెడ్డి, కొల్లు నాగరాజు,కోల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట ఓల్డ్ విలేజ్ లో పర్యటించిన కార్పొరేటర్ నాయకోట



**ఎల్బీనగర్ జనవరి 29, (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** కొత్తపేట పాత గ్రామాన్ని డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ గ్రామస్థులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో సుమారు 1520 సంవత్సరాల నాటి పాత సీవరేజ్ పైప్‌లైన్లు ఉండటంతో తరచుగా అవి బ్లాక్ అవుతున్నాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా పాత సీవరేజ్ లైన్లను పూర్తిగా రీమోడలింగ్ చేయాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కార్పొరేటర్ పవన్ కుమార్ ను కోరారు. అదేవిధంగా, వర్షాకాలంలో నీరు నిలిచిపోతుండటంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, రెయిన్ వాటర్ అవుట్‌గోయింగ్ సదుపాయాలు సరిగా లేవని గ్రామస్థులు తెలిపారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ గోకుల్ నగర్ కాలనీ వైపు స్టార్మ్ వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు చేయడానికి అంచనాలు (ఎస్టిమేట్) సిద్ధం చేయాలని జి హెచ్ ఎం సి అధికారులకు సూచించారు. ఇది ఈ ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. అలాగే, గ్రామంలోని రోడ్లు పూర్తిగా దెబ్బతిని పగుళ్లతో నిండి ఉండటంతో వాహనాలు, ప్రజలు నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు మొరపెట్టుకున్నారు. వీలైన చోట వెంటనే ప్యాచ్ వర్క్ చేయించాలని జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా హెచ్ పి పెట్రోల్ బంక్ నుండి కొత్తపేట పాత గ్రామం ప్రధాన రహదారి వరకు బీటీ రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడానికి అంచనాలు కూడా సిద్ధం చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ పార్వతి, శానిటేషన్ ఏఈ షరీఫ్, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, జవాన్ వినోద్, వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్, బిజెపి సీనియర్ నాయకులు వజీర్ కుమార్ గౌడ్, కాటా విజయ గౌడ్, అశోక్, సంపత్ యాదవ్, గ్రామస్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ కి సీట్ నోటీసులు ఇవ్వడంపై తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొనుపునూరి శ్రీకాంత్ గౌడ్



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 29:** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ కి ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు ఇవ్వడాన్ని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చి,ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక ప్రజలను మభ్యపెడుతూ,కాలయాపన చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్. రాష్ట్రాన్ని గాలికి వదిలేసి,ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం సీట్ విచారణలు,అక్రమ అరెస్టులు. గత వారం రోజుల్లో కేటీఆర్ కు, హరీష్ ,సంతోష్ రావులకు సిట్ నోటీసులు ఇవ్వడం,నేడు మున్సిపాలిటీ ఎన్నికల్లో కేసిఆర్ కు నోటీసులు.నేడు దౌర్భాగ్యమైన పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొంది. ఆధారాలు లేని కేసులకు,కాళేశ్వరం ప్రాజెక్టు, ఫార్ములా ఈ-రేస్ లో నోటీస్ ఇచ్చావు.మున్సిపాలిటీ ఎన్నికలను కాంగ్రెస్ సర్కార్ డైవర్ట్ చేస్తుంది.పాలన గాలికి వదిలి సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేస్తున్న కక్ష సాధింపు రాజకీయాలు. సర్కారు సొమ్ముతో ముఖ్యమంత్రి జల్సాలు చేస్తున్నారు. సంక్రాంతి పండుగ అయిపోయినంక కూడా రైతుభరోసా ఊసే లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పసలేదని అత్యున్నత న్యాయస్థానాలు తేల్చి చెప్పినా, కాంగ్రెస్ ప్రభుత్వం నీచపు రాజకీయాలు చేస్తుంది. రేవంత్ రెడ్డి విదేశాల్లో విహరిస్తూ, అక్కడి నుండి వచ్చే వరకు తెలంగాణలో ఈ పనికిమాలిన కేసుతో చెక్కర్లు కొడుతున్నారు. రేవంత్ సర్కారు ఆడించినట్లు పోలీస్ యంత్రాంగం ఆడుతుండం విచారకరం. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదంగా మారింది. రెండేళ్లుగా దర్యాప్తు బృందం కొండనుతవ్వి ఎలుకను కూడా పట్టలేదు. అధికారులు మారుతున్నారు కానీ ఆధారాలు చూపించడం లేదు. ఎన్ని కేసులు పెట్టినా,ఎన్ని నోటీసులు ఇచ్చినా న్యాయపరంగా ఎదుర్కొంటాం. కెసిఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా అని బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొనుపునూరి శ్రీకాంత్ గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి బోర్ పక్కన వేసిన బోరును సీజ్ చేయాలి

**10 ఫీట్ల దగ్గర బోర్ వేయడంతో నా బోరు అడుగంటి పోయింది**

**రైతు దేవిరెడ్డి శంకర్ రెడ్డి:** క్రైమ్ మిర్రర్, మాడుగులపల్లి ప్రతినిధి: వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా నా బోరుకు 10 ఫీట్ల దగ్గర బోర్ వేయడంతో నా బోరు అడుగంటి పొయ్యి సాగు చేసిన వరి పంట నీరు అందక ఎండిపోయింది. అధికారులు వెంటనే స్పందించి నా బోరుకు పక్కన వేసిన బోరును వెంటనే సీజ్ చేయాలని రైతు దేవిరెడ్డి శంకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా, మాడ్గులపల్లి మండల కేంద్రానికి చెందిన రైతు దేవిరెడ్డి శంకర్ రెడ్డి గురువారం తన వ్యవసాయ క్షేత్రం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాడ్గులపల్లి రెవిన్యూ శివారు సర్వేనెంబర్ 220 లో ఉన్నటువంటి పదిహేను ఎకరాలలో వ్యవసాయం సాగించుటకు గత 20 ఏళ్ల క్రితం మా నాన్న పోరు వేయాగ అదే బోర్ తో వ్యవసాయాన్ని సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. మాకు తెలియకుండా అక్రమంగా మా బోరుకు 10 ఫీట్ల దూరంలో మరో వ్యక్తి వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా బోర్ వేశారన్నారు. దీంతో పక్కనే ఉన్న మా బోరు నిలిచిపోవడంతో తనకు తీవ్ర నష్టం వాటిల్లి సాగు చేసిన వరి పంట నీరు అందక నిండిపోయే పరిస్థితి నెలకొంది అన్నారు. ఈ విషయమై బోరును సీజ్ చేయాలని స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోరు వేసుకుంటే తనకేం అభ్యంతరం లేదని, అక్రమంగా నా బోర్ దగ్గర బోర్ వేయడంతో నా బోరు అడుగంటి పోయిందన్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి తాను చేసిన ఫిర్యాదు మేరకు నిబంధనలకు విరుద్ధంగా వేసిన బోరును సీజ్ చేయాలని రైతు శంకర్ రెడ్డి కోరారు.



# నిరుపేద వితంతువులకు భరోసా

తహసీల్దార్ కు 15 దరఖాస్తుల అందజేత



**క్రైమ్ మిర్రర్,మల్కాజిగిరి:** కుటుంబ యజమానిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద వితంతువులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద మల్కాజిగిరిలో 15 మంది బాధితుల దరఖాస్తులను మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉపేందర్, నీలం సతీష్ గురువారం మల్కాజిగిరి మండల తహసీల్దార్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మంజూరయ్యే రూ. 20,000 ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు తక్షణ ఆసరాగా నిలుస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని కోరారు. ఈ దరఖాస్తులను త్వరగా పరిశీలించి నిధులు మంజూరు చేయించి నిరుపేదలను ఆదుకోవాలని కోరారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేపట్టిన మహా యజ్ఞానికి తామంతా సంపూర్ణ మద్దతు

యువత మద్యానికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

సర్పంచ్ కరంటోత్ లచ్చు నాయక్



**సంస్థాన్ నారాయణపూర్,జనవరి 29(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండలం గంగమూల తండాలో మద్యం నియంత్రణపై అవగాహన ర్యాలీ సర్పంచ్ కరంటోత్ లచ్చు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేపట్టిన మహా యజ్ఞానికి తామంతా సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఆయన కోరుకున్న మద్యరహిత గ్రామంలో గంగమూల తండా మొదటి స్థానంలో ఉంటుందని తెలిపారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అందరి ఆరోగ్యం కోసం తీసుకున్నాడని దానికి అందరం కట్టుబడి ఉండాలని కోరారు.యువత మద్యానికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తద్వారా వారి కుటుంబాలు రోడ్డున పడి ఛిద్రమై పోతున్నాయని అందుకే వారి జీవితాలను బాగుచేయాలనే సదుద్దేశంతో మద్యం నియంత్రణ చేపట్టారని అన్నారు.గ్రామస్తులంతా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువత,మహిళలు పాల్గొన్నారు.

# నామినేషన్ల కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్







**చౌటుప్పల్,జనవరి 29. క్రైమ్ మిర్రర్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు జాగ్రత్త వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ సెంటర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు సందర్శించి మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఈ నెల 30 వరకు కొనసాగుతుందని తెలిపారు.నామినేషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, భద్రతా చర్యలు, త్రాగునీరు,తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, పారదర్శకంగా నామినేషన్ ప్రక్రియ నిర్వహించాలని వారు సూచించారు.నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేసుకునేలా అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. నామినేషన్ కేంద్ర పరిసరాలలో గుంపులుగా ఏర్పడకుండా చూడాలన్నారు. ప్రతి నామినేషన్ పత్రాన్ని నిశితంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవిన్యూ అధికారి అంజయ్య, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

చౌటుప్పల్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

**చౌటుప్పల్,జనవరి 29. క్రైమ్ మిర్రర్ :** నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి ఎం హనుమంతరావు అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో రెండో రోజు నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించినకై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా లేదాని ఆయన స్వయంగా పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు,హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నామినేషన్ పత్రాలను స్వీకరించాలని అధికారులకు తెలిపారు. అభ్యర్థుల దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను, సంబంధిత రిజిష్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్లు సమర్పించే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలించాలని అధికారులకు సూచించారు. రెండవ రోజు ఎంతమంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారని తెలుసుకున్నారు. అలాగే నామినేషన్ పత్రాలకు జతచేయాల్సిన ధృవపత్రాలు సరిగా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతుందా అని, నామినేషన్ల స్వీకరణలో జాగ్రత్తగా వ్యవహరించాలని అలాగే పలు సలహాలు, సూచనలు చేస్తూ అధికారులకు దిశనిర్దేశం చేశారు.టీ.పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేయాలన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ జి వెంకటరామిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# లాభసాటి పంటలపై రైతులకు అవగాహన కల్పించాలి..

జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** అధిక దిగుబడితోపాటు లాభసాటి పంటలను పండించే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అధిక సాంద్రత పంటల సాగు, నానో యూరియా, డిఏపి వాడకం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ రాజేశ్వరి అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ... రైతులకు అధిక లాభాలు వచ్చే విధంగా పంటల సాగుకు ప్రోత్సహించాలన్నారు. పంటల సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెలుకువలను రైతులకు తెలియజేయాలన్నారు. సన్న రకం వరిని సాగు చేసే విధంగా ప్రోత్సహించాలని, అదేవిధంగా సన్న రకం పండించిన రైతులకు క్వింటాల్ కు 500 రూపాయలు ప్రభుత్వం అందజేస్తున్న విషయాన్ని తెలియజేస్తూ వారిలో అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. ఎలాంటి వరిని పండిస్తే అధిక లాభాలు వస్తాయో అనే విషయాన్ని కూడా రైతులకు సూచించాలని ఆమె తెలిపారు. రైతులు శాస్త్రవేత్తలు సూచించిన విధంగా పంటలు సాగు చేసేలా రైతుల్లో అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం మాట్లాడుతూ.. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞులు రూపొందించిన వివిధ రకాల పంటలు




సాగు చేసే విధంగా శాఖ పరంగా దృష్టి సారిస్తామన్నారు. రైతులకు వివిధ కంపెనీల వల్ల నాణ్యమైన విత్తనాలను అందించకపోవడం వల్ల రైతులు మోసపోతున్నారని, రైతులకు ముందస్తుగానే అన్యాయం జరగకుండా సూచనలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఆలస్యంగా నాట్లు వేయడం వల్ల దిగుబడి తక్కువగా వస్తుందని, రైతులందరూ సమయానుకూలంగా నాట్లు వేసే విధంగా రైతులకు సూచించాలన్నారు. సన్న రకాల వరిని పండించడంతోపాటు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన అధికారులు ఆయన సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, వ్యవసాయ శాస్త్రవేత్తలు రాజేశ్వర్ రెడ్డి, రాజా మధు శేఖర్, ఏడిఏలు సందీప్, శంకర్ రాథోడ్, లక్ష్మీ కుమారి, వెంకటేశం, కొమరయ్య, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# ఎవ్వరిది తప్పు..?

**10వ తరగతి విద్యార్థి పై పడ్డ ప్రమాదకర యాసిడ్.**

**సైన్స్ ల్యాబ్ లో టీచర్స్ లేకుండా విద్యార్థులు ఎందుకు ఉన్నట్లు..?**

**పొంతన లేని సమాధానాలు చెబుతున్న ఉపాధ్యాయులు..**

**నవాబ్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ సంఘటన.**

**ఆసుపత్రికి తరలించిన ఉపాధ్యాయులు..**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** సైన్స్ లాబ్ లో కూర్చున్న ఓ విద్యార్థి పై యాసిడ్ పడ్డ సంఘటన నవాబ్ పేట్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చోటుచేసుకుంది. విద్యార్థులు ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం నవాబ్ పేట్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ శిక్షణ సమావేశాన్ని పదవ తరగతి గదిలో నిర్వహించారు. పదో తరగతి చదువుతున్న 24 మంది విద్యార్థులను సైన్స్ ల్యాబ్ గదిలో కూర్చుని పెట్టారు. మధ్యాహ్నం ఏడవ పిరియడ్ సమయంలో 10వ తరగతి విద్యార్థి పై ప్రమాదకరమైన కెమికల్ యాసిడ్ పడడంతో విద్యార్థి గొంతు నుండి కడుపు వరకు కాలిపోయింది. గాయలైన విద్యార్థి తరగతి గది నుండి అరుస్తూ బయటకు రావడంతో ఉపాధ్యాయులు వెంటనే నవాబు పేట్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పొంతనలేని సమాధానాలు చెబుతున్న ఉపాధ్యాయులు, ఇదే విషయంపై ఎంఈఓ అబ్దుల్ రహమాన్ ను వివరణ విద్యార్థినీ విద్యార్థులకు ప్రయోగం అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు లేనప్పుడు సొంతంగా విద్యార్థులు



ప్రయోగం చేసేందుకు ప్రయత్నం చేయగా ఈ సంఘటన జరిగిందని చెప్పుకొచ్చారు. అసలు ప్రయోగమే ఈ నిర్వహించలేదని విద్యార్థులు చెబుతున్నట్లు తెలుస్తుంది.

**సైన్స్ ల్యాబ్ లో ఎందుకు కూర్చోబెట్టినట్లు..**

విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక తరగతి గదులను కేటాయిస్తుందని అందరికీ తెలిసింది. ప్రయోగ నిమిత్తం విద్యార్థులను ప్రయోగశాల గదికి తీసుకెళ్లారు సరే ప్రయోగం పూర్తయ్యాక వారి తరగతి గదిలో ఎందుకు విద్యార్థులను కూర్చోబెట్టలేదనే ప్రశ్న అందరి మదిలో మెలుగుతుంది. ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే విద్యార్థి పై యాసిడ్ పడడానికి కారణమని పలువురు చర్చించుకుంటున్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ఆ సమయంలో ఏం చేస్తున్నట్లని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణ విద్యార్థులపై లేకపోతే మా పిల్లలకు పాఠశాలలో ఇంకా భద్రత ఎలా ఉంటుందని ఉంటుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా ఈ సంఘటనకు కారకులైన ఉపాధ్యాయులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# అత్యధిక మున్సిపల్ మేయర్ స్థానాల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యం

జిల్లా కాంగ్రెస్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** తెలంగాణలో మున్సిపల్ మరియు మేయర్ చైర్మన్లు అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో మేయర్ చైర్మన్ లు అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుని వలె ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ ఫలాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

# చైనా మాంజా పై మాదాపూర్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

ప్రమాదకరంగా వేలాడుతున్న నిషేధిత మాంజా తొలగింపు....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** రోడ్లు, చెట్లు, విద్యుత్ స్తంభాలు, నివాస ప్రాంతాల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న నిషేధిత చైనీస్ మాంజా తొలగింపునకు గురువారం మాదాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పై అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించారు. ఈ చైనీస్ మాంజా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు, జంతువులకు తీవ్ర ప్రమాదం కలిగిస్తుందని విధితమే. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా ఈ స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టారు. ఈ క్రమంలో ఎస్. ఐ. లు బలరామ్, రాఘవేందర్, మరియు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో, అధికారుల సహకారంతో కాకతీయ హిల్స్, కావూరి హిల్స్ కాలనీ లో ప్రాంతాల్లో చెట్లు, విద్యుత్ స్తంభాలు, రోడ్లు, భవనాలు తదితర వాటిపై ప్రమాదకరంగా వేలాడుతున్న మాంజాను తొలగించారు. అలాగే గాలిపటాలు, మంజా విక్రయ దుకాణాల్లో తనిఖీలు చేశారు. వీటిని వినియోగించవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దుకాణాలు, వ్యాపార కేంద్రాలను తనిఖీ చేశారు. చైనీస్ మాంజా వాడకం చట్ట విరుద్ధమని, కొన్నా, వినియోగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. చైనా మాంజా చట్ట విరుద్ధమని, దాని తయారీ, విక్రయం, నిల్వ లేదా వినియోగం నేరమని, ఇటువంటి చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. చైనీస్ మాంజా విక్రయం లేదా వినియోగం ఎక్కడైనా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎక్కడైనా మాంజా వేలాడుతూ కనిపిస్తే జాగ్రత్తగా దాన్ని తొలగించి డిస్పోజ్ చేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు...



# డప్పుచప్పుళ్లతో, అంగరంగ వైభంగా గద్దెకు చేరిన సమ్మక్క దేవత

**పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ క్రైమ్ మిర్రర్ జనవరి 29 న్యూస్:** గుండారం గుట్ట ప్రాంతం నుండి కోయ పూజారులు పూజలు నిర్వహించిన అనంతరం డప్పుచప్పుళ్లతో, ఆటపాటలతో, అంగరంగ వైభవంగా శ్రీ సమ్మక్కను గద్దెకు తీసుకు వచ్చి ప్రతిష్ఠించారు. భక్తులు అధిక సంఖ్యలో సమ్మక్క – సారలమ్మ గద్దెల వద్దకు చేరుకొని కొబ్బరికాయలు కొట్టి అమ్మవార్ల దర్శనం చేసుకొన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో



ఉండాలని, పాడిపంటలు మంచిగా ఉండాలని, భక్తులు కోరుకున్న పనులు జరగాలని, సమ్మక్క – సారలమ్మ దేవతల ఆశీస్సులు తమపై ఉండాలని భక్తులు కోరుకున్నారు. కార్యక్రమంలో కోయ పూజారులు, జాతర కమిటీ నిర్వాహకులు, గుండారం గ్రామ పాలకవర్గం, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు... కోటర్ విధానము మారాలి

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంజం సాంబశివరావు**



**పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని క్రైమ్ మిర్రర్ జనవరి 29 న్యూస్ :**రాష్ట్రము లో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నగారా మ్రోగింది అభ్యర్థులుఇంటింటి ప్రచారానికి వస్తారు ఓటర్లను వివిధ రకాల ప్రలోభాలకు గురి చేస్తారని ఓటరు ప్రలోభాలకు లొంగకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును దుర్వినియోగం చేయకుండా వార్డు డివిజన్ సమస్యలపై అవగాహన ఉన్నవారినే ఎన్నుకోవాలని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంజం సాంబశివరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కోటర్లు మద్య మాంసాలు డబ్బు పంచేవారిని నమ్మొద్దని గెలిచిన తరువాత వారు వడ్డీతో వసూలు చేస్తారని దాని ద్వారా వార్డులు డివిజన్ లు అభివృద్ధికి నోచుకోవని అన్నారు.మద్య మాంసం కు కు ఆశపడి ఓటు వేసే వారు వారికే తెలియకుండా వారి భవిష్యత్ ను వారే కుదువ పెట్టుకొని బానిసత్వం లోకి వెళుతున్నారని గ్రహించాలని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంజం సాంబశివరావు అన్నారు వార్డు డివిజన్ ల సమస్యలపై అవగాహన కలిగి సేవా గుణం కలిగిన వారిని మాత్రమే ఎన్నుకోవాలని చుట్టమనో పక్షమనో స్నేహితులనో చూడకుండా నిబద్ధత కలిగిన మంచి నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు. ఐదు సంవత్సరాల వార్డు డివిజన్ ల అభివృద్ధి ని వారిచ్చే మందు మాంసం డబ్బులకు కుదువ పెట్టి మీ గౌరవాన్ని మీ కుటుంబ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టొద్దని వారిచ్చే కోటర్ మాంసం ఒక్కరోజు తో తీరిపోతుందని ప్రతి ఓటరు గమనించాలని అన్నారు.పోటీ చేసే నాయకులు కూడా ఓటర్లని డబ్బుతో కొనాలని చూడకుండా నిజాయితీగా గెలుపు కొరకు ప్రయత్నించాలని ఆ ప్రయత్నం చేయనివారు పశువుతో సమానమని అన్నారు.నాయకులకు చిత్తశుద్ధి ఉంటే మద్య మాంసాలు డబ్బులు పంచకుండా గెలవాలని అట్టి గెలుపు నాయకుల గౌరవాన్ని పెంచుతాయి అని అట్టి నాయకుడు ఓడినా గెలిచినట్లేనని అన్నారు

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి



ఆర్కతల సర్పంచ్ గంజాయి రేణుకరాములు.

ద్వాక్రా భవనానికి సర్పంచ్, మహిళా సమాఖ్య సభ్యుల శంకుస్థాపన.

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని ఆర్కతల సర్పంచ్ గంజాయి రేణుకరాములు అన్నారు. గురువారం నవాబ్ పేట్ మండల పరిధిలోని ఆర్కతల గ్రామంలో రూ. 10 లక్షల్తో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైనా ద్వాక్రా భవన నిర్మాణానికి సర్పంచ్ గంజాయి రేణుకరాములు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ రాం రెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మమత, పంచాయతీ కార్యదర్శి ఉమా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గంజాయి రేణుకరాములు మాట్లాడుతూ మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు.త్వరలోనే ద్వాక్రా భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. ద్వాక్రా మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివలిలభాగయ్య, వార్డు సభ్యులు,ఐకెపి సిసి శోభ,ద్వాక్రా మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారికి నోటీలివ్వడం శోచనీయం: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు రావలసిందిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని పిలవడం తీవ్ర శోచనీయం.ఇది రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ట,సిట్ విచారణ టీవీ సీరియల్స్ ను తలపిస్తున్నది. ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారంలో పాలకులు ఘోరంగా విఫలమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.అవినీతిలో కూరుకుపోయి, కుంభకోణాల మయం అయిన రేవంత్ సర్కార్ దిక్కుతోచని స్థితిలో ఉంది.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక పదేళ్ల తన సుపరిపాలనలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పై చేస్తున్న దుర్మార్గ ప్రచారంలో భాగమే ఈ నోటీసులు. తెలంగాణ యావత్ ప్రజల గుండె చప్పుడు కేసీఆర్ ను టార్గెట్ చేసి ఎలాంటి సంబంధం లేని కేసులో విచారించాలనే కుట్ర దుర్మార్గం.ప్రభుత్వంలోని అన్ని వ్యవస్థలను దుర్వినియోగం చేసి తమ పార్టీ నాయకులపై విచారణల పేరిట దాడులకు దిగడం తీవ్ర ఆక్షేపణీయం.నాలుగు కోట్ల ప్రజల అభిమాన నాయకులు కేసీఆర్ పై చేస్తున్న నిందారోపణలకు ప్రజలే సరైన సమయంలో సమాధానం చెబుతారు, నోటీసులు,విచారణల పేరుతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు బీఆర్ఎస్ శ్రేణుల పోరాటం ఆగదు. ఎన్ని కుట్రలు, డైవర్షన్లు చేసినా ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలపై తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుంది.విచారణ జరిగే వరకు ఉద్యమం కొనసాగుతుంది.

వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి నోటీసులివ్వడం సిగ్గు చేటు

**ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిఆర్ఎస్ ఉద్యమం ఆగదు: మర్రి రాజశేఖరరెడ్డి**



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** కాంగ్రెస్ కక్షపూరిత రాజకీయాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సుఫోన్ ట్యాపింగ్ కేసు విచారణకు రావలసిందిగా పిలవడం సిగ్గుచేటు అన్నారు. ఇది రాజకీయ కక్ష సాధింపునకు పరాకాష్ట, ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమై డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాక పదేళ్ల తన సుపరిపాలనలో గొప్పగా అభివృద్ధి చేసిన కేసీఆర్ పై చేస్తున్న దుర్మార్గ ప్రచారంలో భాగమే ఈ నోటీసులని, తెలంగాణ యావత్ ప్రజల గుండె చప్పుడు కేసీఆర్ ను టార్గెట్ చేసి ఎలాంటి సంబంధం లేని కేసులో విచారించాలనే ఆలోచన కాంగ్రెస్ తాను తీసుకున్న గుంతలో తానే పడుతుందన్నారు. నాలుగు కోట్ల ప్రజల అభిమాన నాయకుడు కేసీఆర్ పై చేస్తున్న నిరదార ఆరోపణలకు ప్రజలే సరైన సమయంలో సమాధానం చెబుతారని, నోటీసులు,విచారణల పేరుతో ఎన్ని ఇబ్బందులు పెట్టినా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బీఆర్ఎస్ శ్రేణుల పోరాటం ఆగదని పేర్కొన్నారు.ఎన్ని కుట్రలు, డైవర్షన్లు చేసినా ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలపై తమ ఉద్యమం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు.

## కేసీఆర్కు సిట్ నోటీసులు..

## కాంగ్రెస్ సర్కార్ కక్షసాధింపు చర్యే..!

**మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్**




**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం తెలంగాణ అస్తిత్వానికే అవమానమని నవాబ్ పేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్ అన్నారు. గురువారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ విచారణల పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అత్యంత కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనమని చెప్పారు.అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని విమర్శించారు.తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్పై కక్ష సాధింపులకు దిగుతోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.బీఆర్ఎస్ శ్రేణులు, తెలంగాణ ప్రజలు ఇలాంటి కుతంత్రాలను సహించబోరని, ప్రభుత్వ వేధింపులపై గట్టి ప్రతిఘటన తప్పదని ఆయన హెచ్చరించారు.